TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# మన కల్చర్ ప్రపంచానికి పరిచయం చేయాలి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో నిర్మాత అల్లు అరవింద్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రాంతాలతో ముడిపడి ఉన్న కథలతో తెరకెక్కించిన సినిమాలు ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నాయని అన్నారు. సినిమా రంగానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు సురేష్ బాబు, దిల్ రాజు, జెనీలియాతోపాటు హిందీ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.అల్లు అరవింద్ మాట్లాడుతూ.. " గ్లోబల్ రేంజ్‌కు వెళ్లిన పుష్ప, కాంతార లాంటి సినిమాలు రూటెడ్ కథలతో తెరకెక్కినవి. మనం ట్రాన్స్‌ఫార్మర్స్, అవెంజర్స్ చేయాలనుకోవటం లేదు. మన మేకర్స్%ొా% ఇక్కడి కథలనే గొప్పగా ప్రపంచానికి చెబుతున్నారు. ఫోకస్డ్‌గా పని చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చు అని మన సినిమాలు నిరూపించాయి. ఇక్కడ ప్రభుత్వం చాలా సపోర్ట్‌గా ఉంది. చెన్నా రెడ్డి గారి దగ్గర నుంచి రేంవత్ రెడ్డి గారి వరకు ప్రతీ ఒక్కరు ఇండస్ట్రీతో ఫ్రెండ్లీగా ఉన్నారు. 25 ఏళ్ల క్రితం ఇక్కడ సినిమాలు చేయటం స్టార్ట్ చేసినప్పుడు ఎందుకు వచ్చామన్న బాధ ఉండేది. కానీ ఇప్పుడు అందరూ ఇక్కడి వస్తున్నారు.. ఈ స్థాయికి రావటం వెనుక ప్రభుత్వం సపోర్ట్ చాలా ఉంది..30 ఏళ్ల క్రితం కొరియా వాళ్ల కథను ప్రపంచానికి చెప్పటం స్టార్ట్ చేసింది. ఇప్పుడు మన పిల్లలు కూడా కొరియన్ సాంగ్స్ పాడుతున్నారు.. మన కల్చర్‌ను కూడా అలా ప్రపంచానికి పరిచయం చేయాలి" అని అన్నారు.అలాగే నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ.. " ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డప్పుడు సినిమా ఇండస్ట్రీ తమిళనాడులో ఉంది. ఇక్కడి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా. ఇండస్ట్రీ ఇక్కడి రాలేదు. కానీ 25 ఏళ్ల క్రితం ఓ ముఖ్యమంత్రి ట్యాక్స్ విషయంలో తీసుకున్న నిర?యం ఇండస్ట్రీని ఇక్కడికి తీసుకువచ్చింది. ఆ తరువాత మరో ముఖ్యమంత్రి సినిమా కార్మికులకు ల్యాంగ్ ఇవ్వటం కూడా హెల్ప్ అయ్యింది. తెలుగు మేకర్స్ ఏ భాషల్లో సినిమా సక్సెస్ అయినా దాన్ని రీమేక్ చేసేవారు. హైదరా బాద్‌లో సినిమాకు ఫ్లెక్సిబుల్ ఈజీ ఎకోసిస్టమ్ ఉంది" అని అన్నారు.

# డియర్ సందీప్ ధైర్యంగా ఉండండి





బాలక ృష? 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కలర్ ఫొటో, మోగ్లీ ఈ ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురద ృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా.. 'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని సిల్వర్ స్క్రీన్ పై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. . రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చారు సందీప్ రాజ్.కాగా సందీప్ ట్వీట్‌పై మెగా హీరో సాయి దుర్గాతేజ్‌స్పందించారు. 'డియర్ సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది' అని సందీప్ కు భరోసా ఇచ్చాడు సాయి దుర్గాతేజ్. ఇక బేబీ నిర్మాత ఎస్కేఎన్ స్పందిస్తూ.. 'డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్' అని విషెస్ చెప్పారు.

# 43 ఏళ్ల అందానికి రహస్యం ఇదే



అందాల భామ శ్రియ శరణ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, తమిళంతోపాటు హిందీలోనూ తనదైన ముద్ర వేసింది. ఒకప్పుడు కుర్రాళ్ల ఫేవరేట్ హీరోయిన్ ఆమె. తక్కువ సమయంలోనే భారతీయ సినిమా ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ అమ్మడు ఇప్పటికీ సినిమాల్లో బిజీగా ఉంటుంది. తాజాగా ఈ అందాల భామ బ్యూటీ సీక్రెట్స్ గురించ బయటపెట్టిందిదక్షిణాది సినిమా ప్రపంచంలో ఒకప్పుడు చక్రం తిప్పిన హీరోయిన్లలో శ్రియ ఒకరు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో నటించి తనకంటూ మంచి పేరు తెచ్చుకుంది. అందం, అభినయంతోపాటు కథక్ డ్యాన్సర్ గానూ శ్రియ ఫేమస్. ఇప్పటికీ సినిమాల్లో బిజీగా దూసుకుపోతుంది. దక్షిణాది సినిమా ప్రపంచంలో ఒకప్పుడు చక్రం తిప్పిన హీరోయిన్లలో శ్రియ ఒకరు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో నటించి తనకంటూ మంచి పేరు తెచ్చుకుంది. అందం, అభినయంతోపాటు కథక్ డ్యాన్సర్ గానూ శ్రియ ఫేమస్. ఇప్పటికీ సినిమాల్లో బిజీగా దూసుకుపోతుంది.ఒకప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోయిన శ్రియ.. ఇప్పుడు మాత్రం అవకాశం వస్తే ఎలాంటి పాత్రలోనైనా కనిపించేందుకు రెడీగా ఉంటుంది. ఇప్పుడు సహయ నటిగా రాణిస్తుంది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించారు. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా సినిమాల్లో నటిస్తున్నారు. ఒకప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోయిన శ్రియ.. ఇప్పుడు మాత్రం అవకాశం వస్తే ఎలాంటి పాత్రలోనైనా కనిపించేందుకు రెడీగా ఉంటుంది. ఇప్పుడు సహయ నటిగా రాణిస్తుంది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించారు. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా సినిమాల్లో నటిస్తున్నారు.2018లో తన ప్రియుడు ఆండ్రీ కోస్కివ్ ను వివాహం చేసుకున్నారు శ్రియా. వీరికి రాధ అనే అమ్మాయి ఉంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న శ్రియ.. ఇప్పుడు తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యారు. కథానాయికగా కాకుండా పలు పాత్రలు పోషిస్తున్నారు. 2018లో తన ప్రియుడు ఆండ్రీ కోస్కివ్ ను వివాహం చేసుకున్నారు శ్రియా. వీరికి రాధ అనే అమ్మాయి ఉంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న శ్రియ.. ఇప్పుడు తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యారు. కథానాయికగా కాకుండా పలు పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం శ్రియ వయసు 43 సంవత్సరాలు. ఇప్పటికీ గ్లామర్, బ్యూటీ విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. ఇటీవల సూర్య నటించి రెట్రో చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. అలాగే మిరాయ్ చిత్రంలో భూమిక పాత్రలో కనిపించారు. తాజాగా తన బ్యూటీ సీక్రెట్స్ విషయాలను బయటపెట్టారు. ప్రస్తుతం శ్రియ వయసు 43 సంవత్సరాలు. ఇప్పటికీ గ్లామర్, బ్యూటీ విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. ఇటీవల సూర్య నటించి రెట్రో చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. అలాగే మిరాయ్ చిత్రంలో భూమిక పాత్రలో కనిపించారు. తాజాగా తన బ్యూటీ సీక్రెట్స్ విషయాలను బయటపెట్టారు.ప్రతిరోజు వ్యాయామం చేయడం ముఖ్యమంటుంది. అలాగే ఆహారపు అలవాట్లు సైతం జాగ్రత్త తీసుకుంటుందట. మంచిని వినడం, మంచిని చూడడం, మంచి చేయడం కూడా అందానికి రహస్యమే అంటుంది. యోగా, సైక్లింగ్, జిమ్ చేయడం కూడా ఫిట్నెస్ సీక్రెట్స్ అంటుంది. ప్రతిరోజు వ్యాయామం చేయడం ముఖ్యమంటుంది. అలాగే ఆహారపు అలవాట్లు సైతం జాగ్రత్త తీసుకుంటుందట. మంచిని వినడం, మంచిని చూడడం, మంచి చేయడం కూడా అందానికి రహస్యమే అంటుంది. యోగా, సైక్లింగ్, జిమ్ చేయడం కూడా ఫిట్నెస్ సీక్రెట్స్ అంటుంది.

# అందరూ కచ్చితంగా చూడాల్సిన సినిమా.



జయాపజయాలతో సంబంధం లేకుండా హిందీలో వరుసగా సినిమాలు చేస్తోంది జాన్వీ కపూర్. ఈ ఏడాది ఆమె నటించిన 'హోమ్‌బౌండ్', 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారి కి తులసి కుమారి' చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇందులో 'హోమ్‌బౌండ్' మూవీ ఏకంగా ఆస్కార్ కు నామినేట్ అయ్యింది. ఇక గతేడాది ఎన్టీఆర్ దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించిన జాన్వీ ఇప్పుడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి ఆడిపాడుతోంది. బుచ్చిబాబు సనా తెరకెక్కించిన ఈ మెగా మూవీలో జాన్వీ ఓ డిఫరెంట్ రోల్ లో కనిపించనుంది. ఇప్పటికే పెద్ది సినిమా నుంచి రిలీజైన జాన్వీ ఫస్ట్ లుక్ కు అభిమానుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే ఈ జూనియర్ శ్రీదేవి లేటెస్ట్ గా ఓ తెలుగు సినిమాపై ప్రశంసల వర్షం కురిపించింది. ఇటీవలే ఓటీటీలోకి వచ్చి ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ లో దూసుకెళుతోన్న ఈ మూవీని అందరూ చూడాలని కోరింది. ఇంతకు ఆ సినిమా ఏదనుకుంటున్నారా?నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ లవ్ స్టోరీ నవంబర్ 7న థియేటర్లలో విడుదలైంది. డిసెంబర్ 5 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాకు ఓటీటీలో విశేష స్పందన లభిస్తోంది. తాజాగా హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా ఈ సినిమాను చూసి ఫిదా అయింది. అనంతరం తన అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ' 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో రంగులు పూసుకుని, మైక్ ముందు నిల్చుని, కళ్లపై పడుతున్న కాంతిని అడ్డుకుంటున్న రష్మిక ఫొటోను షేర్ చేసిన జాన్వీ.. 'ది గర్ల్‌ఫ్రెండ్. మాండేటరీ వాచ్ (తప్పక చూడాల్సిన సినిమా)' అని రాసుకొచ్చింది. దీనికి కన్నీళ్లతో ఉన్న ఎమోజీ, చప్పట్ల ఎమోజీలను జత చేసింది.

# ఎట్టకేలకు వీడిన ఉత్కంఠ.. అఖండ 2 విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




నందమూరి అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్న సినిమా అఖండ 2. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న విడుదల కావాల్సిన సినిమా చివరి క్షణంలో వాయిదా పడిన సంగతి తెలిసిందే. రిలీజ్ చేయడానికి కొన్ని గంటల ముందు సినిమాను పోస్ట్ పోన్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇప్పుడు బాలయ్య అభిమానులకు శుభవార్త వచ్చేసింది. రిలీజ్ డేట్ ఇదే.. !!ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలక ృష? హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది. 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ. 28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్.ఒక్క దెబ్బతో టాప్ 5.. ఓటింగ్?లో దూసుకొచ్చిన డేంజర్ జోన్ కంటెస్టెంప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

# పనిమనిషిని ఇంటిమనిషిలా చూసుకుంటే బాగా గడ్డి పెట్టింది



నటుడు, యూట్యూబర్ ప్రసాద్ బెహరా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, పనిమనిషితో ఎదురైన సంఘటనల గురించి వివరించారు. విడాకుల తర్వాత తీవ్ర ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో, ఇంటి పనుల కోసం ఒక పనిమనిషిని నియమించుకున్నట్లు తెలిపారు. ఆ పనిమనిషి కేవలం 3,000 రూపాయలు వేతనంగా అడిగినా.. తాను అంతకంటే ఎక్కువ నెలకు 6,000 రూపాయలు ఇవ్వడానికి అంగీకరించానన్నారు. ప్రసాద్ బెహరా తన పనిమనిషిని కుటుంబ సభ్యురాలిగా చూసుకున్నారని వెల్లడించారు. ప్రతి వారం ఆమెకు ఒక కేజీ మటన్ కొనిచ్చేవాడినని, ఆమె కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూసేందుకు నాలుగు రెక్లైనర్ సీట్ల టిక్కెట్లను కూడా తానే కొనేవారని తెలిపారు. అంతేకాకుండా, నెలాఖరున ఆమెకు అవసరమైన బియ్యం, ఇతర సరుకులను కూడా తానే కొని ఇచ్చేవారట.ఇంటి పనులతో పాటు.. తన ఒంటరితనాన్ని తగ్గించడానికి ఆవిడ తనతో ఇరుగుపొరుగు కబుర్లు చెప్పేదట. దీనివల్ల ఆమెతో తనకు మంచి అనుబంధం ఏర్పడిందని ప్రసాద్ వివరించారు. అయితే, ఈ నమ్మకానికి భిన్నంగా ఒక సంఘటన జరిగింది. తన ఇంట్లో ఉన్న దాదాపు నాలుగు వాచీలు మిస్ అయినట్లు ప్రసాద్ బెహరా గమనించారు. చివరికి, తన ఆపిల్ వాచ్‌ను పనిమనిషి కొంగులో కట్టుకుని తీసుకువెళ్తుండగా.. బజర్ మోగడంతో ఆమె పట్టుబడింది. ఈ విషయంపై ప్రశ్నించగా, పనిమనిషి ఆ వాచీలను 400 రూపాయలకు అమ్మేశానని చెప్పిందని, ఇది మరింత ఆశ్చర్యం కలిగించిందని ప్రసాద్ తెలిపారు. దాదాపు లక్షన్నర విలువైన వాచీలను కేవలం 400 రూపాయలకు అమ్మినట్లు చెప్పడంతో ఎంతో బాధ కలిగిందని ప్రసాద్ తెలిపారు. ఈ సంఘటన తనను మానసికంగా చాలా ప్రభావితం చేసిందన్నారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com